# ఏజెన్సీ వైద్య సేవలపై జిల్లా యంత్రాంగం

# స్పెషల్ ఫోకస్...

- తీరిన వైద్యుల కొరత
- మారుమూల ప్రాంతాలకు విస్తరించిన స్పెషాలిటీ వైద్యసేవలు.. పెరిగిన ప్రసవాలు, ఇతర స్పెషాలిటీ సేవలు
- తీరిన డయాలసిస్ రోగుల పాట్లు...
- మందులు.. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు..
- వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు..
- అధికారుల చొరవపై హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు..
- డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్, ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

## వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో మెరుగైన సేవలు..



**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు అధికారుల సమన్వయంతో వైద్య ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ సూచనలు ఇస్తూ ప్రోత్సహిస్తూ జిల్లాలోని గిరిజన మరియు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. జిల్లాలో గత సంవత్సరంలో ముఖ్య మంత్రి మరియు మంత్రులు ఆదేశాలు మేరకు వైద్యం పై శ్రద్ధ పెట్టి అధికారులు కొత్త మెరుగులు దిద్దుతున్నారు. వివరలోకి వెళ్తే...**

**తీరిన స్పెషలిస్ట్ వైద్యుల కొరత :**

ప్రసూతి వైద్యులు మరియు స్పెషాలిటీ వైద్యుల కొరత వేధిస్తున్న తరుణంలో అదనపు ప్రోత్సాహాలు ప్రకటించి నియమాకాలు చేపట్టారు తద్వారా మారుమూల ప్రాంతాలైన ఇల్లందు, అశ్వారావుపేట, మణుగూరు, చర్ల మరియు భద్రాచలం వంటి ఆసుపత్రులలో వివిధ నిష్ణాతులైన వైద్యులు అందుబాటులోకి వచ్చారు. గతంలో నెలకు కేవలం 150 నుండి 200 ఉన్న ప్రసవాల సంఖ్య నేడు 538 కి చేరినది, ఎక్కడికక్కడ సుఖప్రసవానికి సంబంధించిన ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు వైద్యులు, స్కానింగ్ వైద్యులు, ఆపరేషన్ కు సంబంధించిన పరికరాలు మరియు ఇతర వసతులు అన్నీ ఆసుపత్రులలో కల్పించారు.

**తీరిన డయాలసిస్ రోగుల పాట్లు :**

గతంలో డయాలసిస్ రోగుల వారి వైద్యం కోసం నెలలు కొద్ది వేచి చూడాల్సిన పరిస్థితి ఉండేది. రోగి చనిపోతే తప్ప ఇతరులకు స్లాట్ దొరికే పరిస్థితి ఉండకపోయేది. అలాంటిది నేడు సుమారు 53 మిషన్లతో 248 మంది సేవలు పొందుతూ 170 ఖాళీలు ఉన్నాయి. కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, అశ్వారావుపేట, భద్రాచలం మరియు చర్ల వంటి మారుమూల ప్రాంతంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం వలన గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తో అతి స్వల్ప కాలంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల కిడ్నీ రోగుల పాట్లు తప్పించినట్లు అయింది. చర్ల లాంటి మారుమూల గిరిజన ప్రాంతంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం అనేది గిరిజనులకు వైద్య సేవలు చేరువ చేయడంలో జిల్లా కలెక్టర్ మరియు స్థానిక శాసనసభ్యుల చిత్తశుద్ధికి నిదర్శనం.

**ఇల్లందులో మొదలైన ఫిజియోథెరపీ సేవలు :**

ఫిజియోథెరపీ చికిత్స కొరకు రోగులు తమ సొంత ఖర్చులతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించే వారు, డాక్టర్ ఉన్నప్పటికీ పరికరాలు లేవని డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ద్వారా తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి జిల్లా స్థాయి నిధులు తో రెండున్నర లక్షలతో ఫిజియోథెరపీ పరికరాలు మంజూరు చేయడం జరిగింది. తద్వారా రోజుకు 15 మంది రోగులు ఫిజియోథెరపీ సేవలు పొందుతున్నారు.

**విష జ్వరాలు విజృంభిస్తున్న వేళ తీరిన మందుల కొరత :**

విష జ్వరాలు జిల్లాలో విపరీతంగా విజృంభిస్తున్న వేళ జిల్లా కలెక్టర్ , జిల్లా మంత్రుల సమన్వయంతో మందులు మరియు రక్త పరీక్షల కొరకు కావలసిన రీ-ఏజెంట్స్ కొరకు సుమారు 90 లక్షల రూపాయలు మంజూరుచేసి మందుల కొరత తీర్చారు. తద్వారా రోగులపై ఆర్థిక భారం పడకుండా చేశారు.

**మొదలవ్వనున్న కొత్త ఆసుపత్రుల భవంతులు :**

ఇల్లందులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనం ఇటీవలే రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కాగా త్వరలో అశ్వారావుపేట, బూర్గంపహాడ్ మరియు చర్ల ఆసుపత్రుల భవంతుల శంకుస్థాపనలు జరగనున్నాయి.

**వేసవి దృష్ట్యా రోగులకు ప్రత్యేక వసతులు :**

జిల్లాలో ఎండలు మండిపోతున్న వేళ రోగులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఆసుపత్రిలో త్రాగునీటి కొరకు ఆర్వో వాటర్ ప్లాంట్, కూల్ వాటర్ ఫ్రీజ్ లు, కారిడార్లలో సరిపడా ఫ్యాన్లు, వార్డులలో కూలర్లు మరియు ఆపరేషన్ వార్డులో ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ప్రణాళికలతో ఏర్పాటు చేయడం

**డి సి హెచ్ ఎస్, సూపెరింటెండెంట్, ఆస్పత్రి సిబ్బందిని అభినందించిన కలెక్టర్ :**

ఎప్పటికప్పుడు సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి ప్రణాళికా బద్ధంగా సమస్యల పరిష్కారాల కోసం కృషి చేస్తున్న జిల్లా సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు గారు, వివిధ ఆస్పత్రి సూపెరింటెండెంట్ మరియు అంకిత భావంతో మారుమూల ప్రాంతంలో పని చేస్తున్న వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి, పాటిల్ అభినందించారు. వైద్య సిబ్బంది మరింత బాధ్యతలతో సేవలు కొనసాగించాలని వారు కోరారు.



# వనజీవి రామయ్య ఎందరికో ఆదర్శం

## తెలంగాణ కుమ్మర సంగమం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి

**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

పద్మశ్రీ అవార్డ్ గ్రహీత వనజీవి రామయ్య ఎందరికో ఆదర్శం అని తెలంగాణ కుమ్మర సంగమం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నిర్భయ ఆర్గనైజేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్, న్యాయవాది మల్లెల ఉషారాణి అన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చని చెట్ల ప్రాముఖ్యతని గుర్తెరిగి అతని చిన్ననాటి నుండే దాదాపు 60 ఏండ్ల నుండి మొక్కలు నాటుతూ మొక్కల ప్రాముఖ్యతను వివరిస్తూ ఎందరినో మొక్కలు నాటేటట్లుగా ప్రోత్సహిస్తూ, ఖమ్మం జిల్లాలో చిన్న కుగ్రామమైన రెడ్డిపల్లికి చెందిన వనజీవి రామయ్య భారతదేశం గర్వించే విధంగా పద్మశ్రీ అవార్డును తెచ్చుకున్న ధన్యజీవి అన్నారు. వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని, అతనిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ తమ తమ పుట్టినరోజులు, ప్రత్యేక రోజుల సందర్భంగా ఒక మొక్కను నాటి అతని కోరికను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమం టిజేసి రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు కుదురుపాక నరసయ్య, మల్లెల లక్ష్మీపతి, అనిత, రేణిగుంట్ల రవిచంద్ర, దరిపల్లి కిరణ్, దరిపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి జయప్రదం చేయండి



- అంబేద్కర్ జయంతిని సమాజ చైతన్యానికి మార్గదర్శకంగా మార్చండి జేబీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు యెర్రా కామేష్

**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 14న జరగనున్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ కోరారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుకగా కాకుండా,సామాజిక న్యాయం,సమానత్వం,మానవీయ విలువల పోరాటానికి గుర్తుగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు.రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది.సామాజిక,ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల – అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని, ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు కొత్తగూడెం పట్టణంలోని డా. బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రారంభమవుతాయని.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు, ఎమ్మెల్యేలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్.వి.పాటిల్,జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజు ఐపీఎస్ హాజరుకానున్నారని తెలిపారు.ఈవేడుకలకు న్యాయవాది మారపాక రమేష్ కుమార్ కన్వీనర్గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు, జేబీపీ, వివిధ పార్టీల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. డా.అంబేద్కర్ జీవితం ఓ మహాగాధ.అనేక అవమానాలను ఎదుర్కొంటూ, వాటిని జ్ఞానంగా మలచుకుని,కోట్ల మంది నిరుపేదలకు ఆశాకిరణంగా మారిన యోధుడు.ఆయన జయంతి మనం ఒక్కరోజు గౌరవించాల్సిన వేడుక మాత్రమే కాదు – అది మన జీవిత విధానమై మారాలని పిలుపుచ్చారు.అందరూ కలసికట్టుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనవంతం చేయాలని,అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాయి,నున్న శివ చౌదరి,వినయ్,బాబీ,ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# హాయ్ ఎలా ఉన్నావ్..!!

- రామవరం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక
- స్నేహానికి మించిన సంపద లేదు
- జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి లయన్ సంజీవరావు




**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2006 – 07 బ్యాచ్ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో ఆదివారం కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి లయన్ సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ.. స్నేహానికి మించిన సంపద లేదని, బాల్యం నాటి స్నేహితులు, వారితో ఉన్న స్నేహం జీవితంలో ఎవ్వరూ మర్చిపోలేరని అన్నారు. ప్రతి తల్లిదండ్రి తన బిడ్డల పట్ల జాగ్రత్త కలిగి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నటువంటి ఉపాధ్యాయులు ఎడల మర్యాదగా నడుచుకొనుచు సమాజానికి మన వంతుగా సహాయ పడదాం అని అన్నారు. ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేక అతిథిగా కొత్తగూడెం ప్రవీణ్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. 2010 కు ముందున్న ఆనాటి విద్యార్థులకు , 2010 కు తరువాత గల నేటి తరం విద్యార్థుల కు గల తేడాలను స్వభావాలను వివరించారు. తల్లితండ్రులు తమ పిల్లల చదువుల పైన ఎప్పటికప్పుడు పరిశీలిస్తూనే తగు సూచనలు సలహాలు ఇచ్చి వారి అభివృద్ధి పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం పాఠశాల లో 2007 లో పనిచేసిన ఉపాధ్యాయులు లయన్ షేక్ దస్తగిరి, రామ కోటేశ్వర రావు, చందర్ రావు, ప్రభాకర్ రాజు, రవీలా దేవి, బాబూరావు లను ఘనంగా శాలువాలతో జ్ఞాపికలతో ముఖ్య అతిథి సంజీవ రావు, ప్రవీణ్ రెడ్డిలు, పూర్వ విద్యారదులు కలసి సత్కరించారు. విద్యార్థులు తమ చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. హాయ్ ఎలా ఉన్నావ్.. ఏం చేస్తున్నావ్, ఎక్కడ ఉంటున్నావ్.. పిల్లలు ఎంత మంది.. ఏం చేస్తున్నారు, ఇలా కుశల ప్రశ్నలు వేసుకున్నారు. 17 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు హరీష్, రాజేశ్వరి, సంజీవ్, ప్రేమ్, నరసింహ, హథీరాం, వెంకటేష్ , వినయ్ సాగర్, యేసు, సల్మా, గాయత్రి, సౌజన్య, స్రవంతి, మొత్తం గా 56 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రామవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుబ్బారావు, శంకర్ లు పాల్గొన్నారు.









# కలెక్టరమ్మ కావాలి తల్లీ..!!

- ఊరి పేరును రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చావు..
- ఐదు ఉద్యోగాలు సాధించి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచావు
- గ్రూప్ వన్ సాధించిన జంగం జ్యోతి శిరీషకు డా. బి.ఆర్ అంబేద్కర్ యూత్, గ్రామస్తుల ఘన సన్మానం

**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో డా. బి.ఆర్ అంబేద్కర్ యూత్, గ్రామ పెద్దల అధ్వర్యంలో ఐదు ఉద్యోగాలు సాధించిన జంగం పౌలు, శారమ్మ పెద్ద కూతురు జంగం జ్యోతి శిరీషను ఆదివారం గ్రామంలోని డా. బి.ఆర్ అంబేద్కర్ స్టాచ్యు వద్ద ఘన సన్మానం చేయటం జరిగింది. ఈ సన్మానాన్ని ఉద్దేశించి గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో కలెక్టర్ కావాలని ఆశీర్వదించారు. మిట్టపల్లి గ్రామానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చిన జ్యోతి శిరిషకి అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రూప్ వన్ ఉద్యోగం సాధించిన జ్యోతి శిరీష మాట్లాడుతూ.. ఏదైన సాధించాలంటే ఎన్ని సమస్యలు ఎదురైనా పట్టుదల, సంకల్పంతో ముందుకు వెళ్ళాలని, తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి నేటి తరం యువత వారి కన్న కళలను సాకారం చెయ్యాలి అని అన్నారు. సన్మానం చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్ యూత్, గ్రామపెద్దలకు ధన్యవాదాలు తెలియచేసారు. భవిష్యత్తులో తాను పుట్టిన గ్రామానికి తన వంతు సహాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొండ జాను, గుత్తికొండ శ్యాము, బూర్గు అల్ఫన్స్, పానెం కిరణ్, అంబడిపూడి శీను, జల్ది వెంకటేష్, జనుగు సోమశేఖర్, కందుల వెంకటి, కనపర్తి చిన్నప్ప, వేల్పుల కృష్ణ, అంబడిపూడి కాటయ్య, జినుగు క్రిష్ణ, గుత్తికొండ బాలజేసు, పానెం దేవ దాసు, పానెం పుల్లయ్య, బూరుగు క్రిష్ణ,ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.






# పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలలో పాల్గొన్న ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్

**శామ్, ఏప్రిల్ 13(కెరటం ప్రతినిధి)**

కోటి మొక్కలు నాటిన పద్మశ్రీ వనజీవి రామయ్య గుండెపోటుతో హటర్మరణం చెందినారు. ఖమ్మం జిల్లా రెడ్డిపల్లిలో ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, భారత ప్రధాని నరేంద్ర మోదీ చే ప్రశంసలు అందుకున్న మొక్కల రాజశేఖర్ ఆయన స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. పద్మశ్రీ వనజీవి రామయ్య ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లటానికి కృషి చేస్తామన్నారు. వనజీవి రామయ్య తలకు పెట్టుకునే వృక్షో రక్షతి రక్షిత హెడ్ ప్లే కార్డ్‌ని తలకు పెట్టుకొని, ఒక సపోటా మొక్క పట్టుకొని అంత్యక్రియలలో పాల్గొన్నారు, పద్మశ్రీ వనజీవి రామయ్య సమాధి వద్ద డీ ఎఫ్ ఓ, ఫారెస్ట్ అధికారులు, ప్రముఖులు వనజీవి రామయ్య అభిమానులు, ప్రకృతి ప్రేమికులచే మొక్కను నాటించారు. ఈ కార్యక్రమంలో రజాక్ ( సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియూసీ వైస్ ప్రెసిడెంట్), ఎండి గౌస్ బాయ్ (సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్ టియుసి జాయింట్ సెక్రెటరీ), లగడపాటి రమేష్ చంద్(భద్రాద్రి సోను సూద్), ప్రకృతి ప్రేమికులు, నడవండి వేణుగోపాల్, సురేష్ గుప్తా, ధర్మ పరిరక్షణ నారాయణ, జనార్ధన్, ప్రకృతి ప్రకాష్, వరంగల్ ప్రకాష్, ఎస్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.